www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 26 నవంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థినీ విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని మద్దాలి వారిపేట సాంఘిక బాలుర వసతి గృహానికి ఎస్‌బిఐ సమకూర్చిన టెలివిజన్‌ను శనివారం ఆయన అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక అవసరాలైన విద్య, వైద్య రంగాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిధులు అందించి సమాజ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలని కార్పొరేట్ సంస్థలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ విఐపి నాయుడు, 14వ వార్డు కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు, పదో వార్డ్ కౌన్సిలర్ దుర్గాబాయి, ఎస్‌బిఐ ప్రతినిధి రమేష్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, వార్డెన్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిలో గురుకుల పాఠశాల

- పూర్తికాని తాగునీటి ప్లాంట్లు
- మూడేళ్లుగా లేని కాస్మోటిక్ ఛార్జీలు
- శిథిలావస్థలో టాయిలెట్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం రూ.15కోట్ల రూపాయలతో నిర్మించిన గురుకుల పాఠశాలలో పలు సమస్యలతో సతమతమవుతోంది. మూడేళ్లుగా సమస్యలను పట్టించుకునే నాథుడే లేకపోవడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. రామచంద్రపురం మండలంలోని ద్రాక్షారామ పరిసర ప్రాంతాలకు ఉపయోగపడేలా విధంగా గత ప్రభుత్వం ఆదివారపుపేట సమీపంలో గురుకుల పాఠశాల నిర్మించింది. ఈ పాఠశాలలో సుమారు 400 మంది 6 నుండి 10 తరగతిలో విద్యార్థులు చదువుతుండగా 120 మంది జూనియర్ కాలేజి విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఇక్కడ విద్యార్థులకు తాగునీటి సౌకర్యానికి నాడు-నేడు అభివృద్ధి పనుల్లో భాగంగా రెండు ఆర్ఓ ప్లాంట్లు మంజూరు చేశారు. వీటి ద్వారా విద్యార్థులకు రక్షిత మంచినీరు లభిస్తుందని ఆశించిన రెండేళ్లుగా పనులు ప్రారంభం కాలేదు. ఎక్కడ లభించే గ్రౌండ్ వాటర్‌నే విద్యార్థులు ఉపయోగిస్తున్నారు. మొత్తం 529 మంది విద్యార్థులు ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ కూడా లేకపోవడంతో ఇక్కడ మట్టిలో తుప్పల్లో, మొక్కల మధ్య విద్యార్థులు ఆటలు కొనసాగిస్తున్నారు. హాస్టల్ బయట రెండేళ్లుగా ఒక్క విద్యుత్ దీపం కూడా లేకపోవడంతో హాస్టల్ అంతా చిమ్మ చీకటిగా ఉండి రాత్రి సమయంలో విద్యార్థులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. హాస్టల్లోని టాయిలెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి చాలీ చాలని సిబ్బంది వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. కొన్నింటికి డోర్లు కూడా లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారు. మూడేళ్లుగా విద్యార్థులకు సబ్బులు, షాంపులు కొనుక్కునేందుకు ప్రభుత్వం చెల్లించే కాస్మోటిక్ ఛార్జీలు ప్రభుత్వం నిలిపివేయడంతో జుట్టు కత్తిరించుకునేందుకు సైతం విద్యార్థులు డబ్బులు చెల్లించవలసి వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌తోనే పాలన

ద్రాక్షారామం గురుకుల పాఠశాలకు ప్రిన్సిపల్ లేకపోవడంతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా ఎన్‌వి.నాగేశ్వరరావును రెండు నెలలుగా ఆయన కూడా అనారోగ్యానికి గురై మెడికల్ లీవ్‌లో ఉన్నారు. దీంతో మరో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా శంకర్‌ను నియమించారు. ఎక్కడ పూర్తిస్థాయి బాధ్యతలతో ప్రిన్సిపల్‌ను నియమించాల్సి ఉంది.

పేరెంట్స్‌కు తప్పని తిప్పలు

గురుకుల పాఠశాలలో విద్యార్థులను కలుసుకునేందుకు వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఇక్కడ ఇక్కట్లు తప్పడం లేదు. పేరెంట్స్ వచ్చినప్పుడు బయటే ఎండలో ఎంతసేపు నిలబడాల్సి అర్థం కాని పరిస్థితి. విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చేటప్పుడు విద్యార్థులను కలుసుకునేందుకు ఒక షెడ్డు ఏర్పాటు చేయాలని కనీసం కుర్చునేందుకు అవకాశం కల్పించాలని, విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, పాఠశాల బయట గ్రౌండ్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని, టాయిలెట్లు రిపేర్లు చేయించాలని, టాయిలెట్లు వద్ద సరిపడా సిబ్బంది నియమించాలని, విద్యార్థులకు రక్షిత మంచినీరు సౌకర్యాన్ని కల్పించాలని, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించాలని, ప్రతివారం చర్మ వ్యాధుల వైద్యులు, కంటి వైద్యులు విద్యార్థులను పరీక్షించేందుకు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సౌకర్యాల మెరుగుకు కృషి చేస్తున్నాం

గురుకుల పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు మా వంతు కృషి చేస్తున్నాము. నాడు-నేడులో మంజూరైన ఆర్‌ఓ ప్లాంట్ల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు రక్షిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. దాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తాము. ప్లేగ్రౌండ్, విద్యుత్ విషయంలో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

- శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుడు.

సంఘ చైతన్యంతో యుటిఎఫ్ ముందుకు సాగాలి

ప్రజాశక్తి-మండపేట

సంఘ చైతన్యంతో యుటిఎఫ్ ముందుకు సాగాలని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తాపేశ్వరంలో పోలిశెట్టి సత్తిరాజు భూషణం ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండలం నూతన కౌన్సిల్ సమావేశం మైపాల త్రినాథరావు అధ్యక్షతన శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ఐవి మాట్లాడారు. శ్రమజీవుల పోరాటంలో యుటిఎఫ్ పాలుపంచుకుందన్నారు. యుటిఎఫ్ ఎన్నో పోరాటాలను బలపరిచిందన్నారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్ రాజ్యాంగం అమలు జరగడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం ఏమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే ఒక చట్టం కూడా తీసుకురాలేదన్నారు. ఎపిలో నాలుగు చట్టాలు అమల్లోకి వచ్చాయని, అసెంబ్లీ సమావేశాల్లో చర్చ లేకుండా రచ్చ జరుగుతోందన్నారు. ఆరేళ్లలో ప్రభుత్వం ఒక్క డిఎస్‌సి కూడా వేయలేదన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన పలువురిని సత్కరించారు. ఎంఇఒలు నాయుడు రామచంద్రరావు, శాలెం రాజు సోమిరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డివి.రాఘవులు, నాయకులు పి.సురేంద్ర, కె.గోపాలకృష్ణారెడ్డి, తాడి శ్రీనివాస్, గొడవర్తి సుధాకర్, జి.రాజు, గంటి వీర్రాజు, సీతాదేవి, పనసయ్య, చింతపల్లి ప్రసాద్, రాజమండ్రి రమణ పాల్గొన్నారు.

సత్యవతి కుటుంబానికి జయప్రకాష్ పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ప్రముఖ సంఘ సేవకులు, వైద్యురాలు డాక్టర్ పాలడుగు సత్యవతి కుటుంబాన్ని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల పాటు పేద ప్రజలకు చంద్రమౌళి సత్యవతి దంపతులు వైద్య సేవలు అందించడంతోపాటు సమాజసేవ చేసి ఆదర్శవంతమైన జీవితం గడిపారన్నారు. నేటి ఆధునిక సమాజంలో వైద్యం ఖరీదైపోయిందని పెద్ద పెద్ద ఆసుపత్రులు నగరాల్లో ఏర్పాటు చేస్తున్నప్పటికీ సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం విఫలమైన నేటి సమాజంలో ఇటువంటి చిన్న చిన్న ఆస్పత్రులు నిర్వహించే వైద్యులను సమాజం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. శరీరంలో ప్రతి అవయవానికో డాక్టర్ ఉన్న నేటి సమాజంలో సంపూర్ణంగా వైద్యం అందించే వైద్యులు కరువయ్యారన్నారు. ఈ దంపతుల జీవితాన్ని యువత స్ఫూర్తి పొందాలన్నారు. కుల, మత, రాజకీయాలను పక్కనపెట్టి సమాజ సేవకు కృషి చేయాలన్నారు. తొలుత సత్యవతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన వెంట రెడ్ క్రాస్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ వైడి.రామారావు, ఇనపకోళ్ల శ్రీహరి, వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ గణేష్, దాసరి తిరుమలరావు తదితరులు ఉన్నారు.

సత్యవతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న జయప్రకాష్

రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

సిపిఎం, సిఐటియు సీనియర్ నాయకుడు కందికట్ల రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పిలుపు ఇచ్చారు. శనివారం సోంపల్లిలో పార్టీ శాఖా కార్యదర్శి బుంగ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన రామారావు ప్రథమ వర్ధంతి సభలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. రాజోలు మండలంలో పార్టీని విస్తరించడంలో రామారావు పాత్ర మరువలేనిదన్నారు. అనేక కష్టాలు వచ్చినప్పటికీ కడదాకా ఎర్ర జెండాను నమ్ముకొని ఉన్నారన్నారు. తొలుత రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, సిపిఎం సీనియర్ నాయకులు దువ్వా శేష బాబ్జి, జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్ర రావు, సిహెచ్. సూర్య ప్రకాశరావు, ఐద్వా నాయకురాలు కందికట్ల గిరిజ, తాడి శ్రీరామ్మూర్తి, గోగి సిద్ధార్థ, సిపిఐ నాయుకులు దేవా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సత్యశ్రీ రోడ్డులో ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ పరిధిలోని రాజరత్న జంక్షన్ నుంచి బైపాస్ రోడ్డు జంక్షన్ వరకు ఉన్న సత్య శ్రీ రోడ్డులో మున్సిపల్ అధికారులు శనివారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. సత్యశ్రీ రోడ్డులోని కోళ్ల ఫారం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పేరుకుపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి చెత్తాచెదారం డంపింగ్ యార్డ్‌కు తరలించారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్య తెలిపారు.

పనులు చేస్తున్న సిబ్బంది

సమిష్టిగా మండలాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా కృషి చేసి మండలాన్ని అన్ని రంగాలలోనూ అభివద్ధి చేయాలని ఎంపిపి దంగేటి జానకి రాంబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు సమస్యలను లేవనెత్తారు. దీనిపై స్పందించిన జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాఖల వారీగా అధికారులు చేపడుతున్న పనులపై సమగ్ర నివేదికతో సమావేశాలకు వచ్చి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. చినగాడవిల్లి సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, వైద్యాధికారి ఎల్.నాగార్జున, డ్రైన్స్ ఎఇ సునీత, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, సర్పంచులు కుంచే బుల్లియ్య, సలాది ఊర్మిళాదేవి, యర్రంశెట్టి రామచంద్రరావు, పెయ్యల రాజ్‌కుమార్,చిక్కం పెదబాబు, నల్లా బాపండి, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అచ్యుత జానకి

కిడ్నీలు పాడై సాయం కోసం నిరీక్షణ

ప్రజాశక్తి-కొత్తపేట

మండలంలోని బిళ్లకుర్రు గ్రామ శివారు మట్టపర్తివారిపాలెంకు చెందిన యువకుడు మట్టపర్తి వెంకటేష్ కొద్ది రోజులు నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అతనిని వైద్య చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా డాక్టర్లు రెండు కిడ్నీలు పాడైపోయాయని తెలిపారు. యువకుడి తల్లి ఒక కిడ్నీ దానం చేయడానికి సిద్ధపడ్డారు. కిడ్నీ మార్పిడికి సుమారు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, రోజూ కూలి పనికి వెళ్తే కానీ గడవని తమకు చికిత్స కోసం రూ.6 లక్షలు ఖర్చు పెట్టే స్తోమత లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. దాతలు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు సాయం చేయాలని అర్థిస్తున్నారు. సాయం చేయదలచిన దాతలు బాధితుడు వెంకటేష్ ఫోన్‌పే నంబర్ 9391504743కు సాయం పంపిచాలని కోరారు.

27 నుంచి లోకేష్ యాత్ర పునః ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నవంబర్ 27 నుంచి కోనసీమలో పున్ణ ప్రారంభమౌతుందని టిడిపి నేత ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం పట్టణంలోని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఇంటివద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రాజోలు నియోజకవర్గం పొదలాడలో నిలిపివేసిన పాదయాత్ర తిరిగి అదే గ్రామం నుండి ఉదయం 10 గంటలకు పున్ణ ప్రారంభమౌతుందని తెలిపారు. అనంతరం తాటిపాక చేరుకుని అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటి హరీష్ మాధుర్, పార్టీ నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జ్యోతుల నవీన్, మెట్ల రమణబాబు, చిక్కాల గణేష్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి నిరంతర కృషి

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతు సంక్షేమానికి ఎంసి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. చిరతపుడిలో సొసైటీ కార్యాలయం వద్ద శనివారం సర్పంచ్ కోట బేబీరాణి, సొసైటీ చైర్‌పర్సన్ బొంతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తొండవరంలో సర్పంచ్ రామలింగరాజు ఆధ్వర్యంలో 51 మంది రైతులకు లీజు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంగాతాయారు, వైస్ ఎంపిపి ఎన్.నాగరాజు, సొసైటీ చైర్‌పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, వాసంశెట్టి చినబాబు, పేరి శ్రీను, వెన్నపు రాంబాబు, మద్దింశెట్టి పుల్లయ్య నాయుడు, మల్లిబాబు పాల్గొన్నారు.

లీజు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

పుట్టిన రోజుకు వేడుకలొద్దు : ఎంఎల్ఎ చిర్ల

ప్రజాశక్తి-రావులపాలెం

తన పుట్టినరోజు సందర్భంగా ఎటువంటి ఆర్భాటాలూ, ఆడంబరాలు చేయకుండా సేవా కార్యక్రమాలు చేబట్టాలని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి వైసిపి నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26న తన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో శనివారం ఆయన అభిమానులు ఊబలంకలోని మదర్ థెరిసా మనో వికాస కేంద్రం వద్ద, రావులపాలెం చుట్టుపక్కల గల అనాథాశ్రమాలు, అంధుల పాఠశాలల బాలబాలికలతో కేక్ కట్ చేయించి ఎంఎల్ఎ జగ్గిరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ టికెవి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలమూరు బార్ అసోసియేషన్ ట్రెజరర్ ప్రముఖ లాయర్ బి.విద్యా ప్రసన్న హాజరయ్యారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం ఆవశ్యకత, రాజ్యాంగం అవసరాన్ని వివరించారు. బి.విద్యా ప్రసన్నకు సంబంధించిన ఉమెన్ ఎంపవర్మెంట్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా కాలేజీకి సంబంధించిన అంధ విద్యార్థులకు చెక్కులను అందజేశారు. విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాపకులు వెంకన్న, డాక్టర్ మధు కుమార్, సుందర్, అభినయ్, బాబూరావు, చంటిబాబు, శాంతకుమారి దిలీప్ కుమార్, ఎస్.రాంబాబు, డాక్టర్ జె.నెహ్రూ నాయక్, ఎ.ఆనందరావు పాల్గొన్నారు.

29న అల్లవరంలో జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 29వ తేదీన ఉదయం 10 గంటల నుంచి అల్లవరం మండలం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తామని కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారని, కావున అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆ ప్రకటనలో ఆయన కోరారు.

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

18 ఏళ్లు దాటిన విద్యార్థులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వేంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకొని, రాబోయే ఎన్నికలలో ఓటును వినియోగించుకుని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, తహశీల్దారు పల్లవి, ప్రిన్సిపల్ కె.మనోహర్, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కెవిఆర్ఎస్.నరసింహారావు, ఎండీ కె.శ్రావణ్ దిలీప్, వై.వరప్రసాద్, సిహెచ్.జాన్‌పాల్, డాక్టర్ కె.హెమవిజిత, సంసోన్, నాగరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీకి రూ.3.26 లక్షల ఆదాయం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి దేవస్థానంలో శనివారం లడ్డూ ప్రసాదం విక్రయం, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.2,43,200, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.83,340, మొత్తం రూ.3,26,540 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ జి.మాధవి తెలిపారు. స్వామి వారిని 4,591 మంది దర్శించుకుని 3,624మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

'వైఎస్.జగన్‌తోనే సుభిక్షమైన పాలన'

ప్రజాశక్తి - మామిడికుదురు

రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కావాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎంపి చింతా అనురాధ, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. కొమరాడలో ఉపాధి హామీ నిధులు రూ.40 లక్షల వ్యయంతో దాతలు నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంఎల్ఎలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబుతో కలసి ఎంపి శనివారం ప్రారంభించారు. సర్పంచ్ వలవల సత్యవేణి సత్యమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఎలు మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజకుమారి, జెడ్‌పిటిసి కె.అంజిబాబు, మాకనపాలెం సర్పంచ్ మద్దాల బాబూరావు, ఈదరాడ సర్పంచ్ చుట్టుగుళ్ల లక్ష్మి, కటకంశెట్టి ఆదిత్య, బొలిశెట్టి భగవాన్, గుబ్బల రోజా రమణి, వలవల సాయిబాబు, మద్దాల ప్రభాకర్ పాల్గొన్నారు.

సచివాలయ ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎంఎల్ఎ లు

కార్టూ'నిజం'



యువగళం యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు, మామిడికుదురు

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తూరు సెంటర్ ఎన్‌టిఆర్ ఫంక్షన్ హాల్లో టిడిపి మండల అధ్యక్షుడు మెర్ల గోపాల స్వామి అధ్యక్షతన టిడిపి శ్రేణులతో కలసి శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తూ, దగాపడ్డ ప్రజలకు అండగా నిలిచిన యువగళం పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. జగన్ రాజకీయ కుట్రల వల్ల పాదయాత్ర వాయిదా పడిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిరెడ్డి పెదకాపు, ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు, సలాది నాగేశ్వరరావు, నాగిరెడ్డి వెంకటరత్నం, ఈదల రమేష్ పాల్గొన్నారు.

మామిడికుదురు మండలం పాసర్లపూడిలో టిడిపి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, జాలెం శ్రీనివాసరాజా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామన రాంబాబు మాట్లాడుతూ అధికార పార్టీ అక్రమ అరెస్టులతో నిలిచిన లోకేష్ పాదయాత్ర ఈ నెల 27 సోమవారం పున ప్రారంభం అవుతున్న తరుణంలో టిడిపి జనసేన పార్టీల శ్రేణులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డొక్కా నాథ్‌బాబు, మోకా ఆనంద సాగర్, బోణం బాబు, మద్దాల కృష్ణమూర్తి, డివివి.సత్యనారాయణ, వక్కలంక బుల్లియ్య, బడుగు జోగేష్, బొంతు పెదబాబు, జనసేన నేతలు శిరిగినీడి వెంకటేశ్వరరావు, అడబాల తాతకాపు, కొమ్ముల జంగమయ్య, తుండూరు బుజ్జి, కొమ్ముల కొండలరావు, మద్దా చంటి, వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాశర్లపూడి సమావేశంలో పాల్గొన్న టిడిపి, జనసేన నాయకులు

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేశనకుర్రు పంచాయితీ పరిధిలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలకు అభివృద్ధి కమిటీ కో ఆప్షన్ మెంబర్ సలాది శేషారావు హైస్కూల్‌కు రూ.10 వేలు విలువైన సౌండ్ సిస్టమ్‌ను శనివారం అందించారు. సర్పంచ్ బీర సత్య కుమారి సమక్షంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సిహెచ్ శంకర నారాయణ ఈ సౌండ్ సిస్టమ్‌ను శేషారావు అందజేశారు. ఆర్.నాగార్జునరావు, పి.శ్రీనివాసరావు, ఎస్.రమేష్ బాబు, ఎస్.దుర్గాభవాని, వి.సత్యనారాయణ, శేషారావును అభినందించారు.

ఘనంగా చిట్టూరి శ్రీనివాస్ పుట్టిన రోజు

ప్రజాశక్తి -అయినవిల్లి

టిడిపి మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు శనివారం అయినవిల్లిలంకలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కేకును కట్ చేయించి పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నం బాల విజయారావు, మద్దాల సుబ్బారావు, నేదునూరి వీర్రాజు, బిబి.జోగేష్, కుడుపూడి బుజ్జి, మోర్త సత్తిబాబు శు పాల్గొన్నారు.

శీనివాస్ పుట్టినరోజు వేడుకల్లో నాయకులు

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం చంద్రబాబుతోనే సాధ్యమని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండలంలోని కోరుమిల్లిలో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్క అవకాశం అంటూ జగన్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన కాకినాడకు చెందిన చిట్టూరి రూ.50,000 విరాళంగా ఇచ్చినట్టు ఆలయ ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఆయనను ఆలయ ప్రధాన అర్చకులు శేష వస్త్రములతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బాలునికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని జె.కొత్తూరులో రోడ్డు దాటుతున్న బాలుణ్ణి టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జె. కొత్తూరు గ్రామానికి చెందిన సైనం జయిన్ను కుమారుడు మహేంద్ర శుక్రవారం సాయంత్రం రోడ్డు దాటుతుండగా జగ్గంపేట వైపు నుంచి గోకవరం వైపు వెళ్తున్న టాటా ఏస్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఆ బాలునికి తలకు బలమైన గాయం కావడంతో జెడ్. రాగంపేట సాయిహాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సైనం జయిన్ను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విధివారిలంకలో ఎస్ఇబి దాడులు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని కేదార్లంక శివారు విధివారిలంకలో శనివారం ఎస్ఇబి అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేసి 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 15 లీటర్ల నాటుసారా, 18 లీటర్ల యానం మద్యం బాటిళ్ళు, ఒక మోటార్ సైకిల్, సారా తయారీకి ఉపయోగించే స్టవ్, గ్యాస్ సిలిండర్‌ను, స్వాధీనం చేసుకున్నామని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి ఖాదర్ బాషా నాటు సారా కేసులు, చట్టపరమైన చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ దాడుల్లో పలువురు అధికారులు పాల్గొన్నారు.



గోదావరి కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

గోదావరి కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం హుస్సేన్‌పురం సమీపంలో ఒక ట్రాక్టర్ అదుపు తప్పి గోదావరి కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ట్రాక్టర్ ముందుగా వెళుతున్న పాసింజర్ ఆటోకు ప్రమాదం తప్పింది. సామర్లకోట నుంచి వేట్లపాలెం వెళుతున్న ట్రాక్టర్ శనివారం అతివేగంగా వస్తున్న ఒక ఆటోను తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి గోదావరి కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తమైన డ్రైవర్ ట్రాక్టర్‌ను గోదావరి కాలువ వైపునకు మళ్లించి ట్రాక్టర్ నుంచి కాలువలోకి దూకడంతో ప్రమాదం తప్పింది. ఆటో డ్రైవర్ సమయస్ఫూర్తితో ప్రయాణికులతో వెళుతున్న ఆటోకు, ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

మండపేట : పట్టణ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పట్టణ సిఐ అఖిల్ జామా అన్నారు. శనివారం మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఐ కోన అప్పారావుతో కలిసి మాట్లాడుతూ కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవడంతోపాటు బైకులపై ప్రయాణించే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించడంలో భాగంగా ఈ కార్యక్రమాలు ప్రతినెలా నిర్వహిస్తున్నామన్నారు. ఇన్‌ఛార్జి నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్ కుమార్, ఇన్‌ఛార్జి సతీష్ పాల్గొన్నారు.

రబీ సాగుకు సమాయత్తం

అమలాపురం రూరల్ : కామనగరువు -1 రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు ఆధ్వర్యంలో శనివారం అమలాపురం సబ్ డివిజన్‌లో ఉన్న రైతు భరోసా కేంద్ర సిబ్బందికి రబీ సాగు సమాయత్తంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.బోసు బాబు మాట్లాడుతూ రైతులందరూ డిసెంబర్ మొదటి వారంలో నారుమళ్లు వేసుకుని డిసెంబర్ నెలాఖరుకు నాట్లు వేసుకోవాలని తెలిపారు. వెదజల్లే పద్ధతి పాటిస్తే డిసెంబర్ 21 లోగా వెదజల్లుకునేలా తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంఎం.షంషీ, వ్యవసాయ అధికారి కె.ధర్మప్రసాద్, కె.సునీత, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

అమలాపురం : బాల్యవివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ పిలుపునిచ్చారు. శనివారం అమలాపురం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ మతాల పెద్దలతో బాల్యవివాహాలను నిర్మూలించడంలో తీసుకోవలసిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. స్కూల్స్, కాలేజీల నుంచి డ్రాపౌట్ అయిన బాలికల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అందుకే ప్రభుత్వం స్కూలు కాలేజీల నుంచి డ్రాపౌట్ అయిన పిల్లల మీద ప్రత్యేక దృష్టి సారించి వారు తిరిగి చదువుకునేలా ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ జివి.సత్యవాణి, దేవాదాయ శాఖ ఎసి కె.ప్రసాద్, వక్ఫ్ బోర్డు మెంబర్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో యువకుల ప్రతిభ

అమలాపురం : కర్నూల్‌లో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 67 కేజీల భాగంలో అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్‌కు చెందిన బి.యశ్వంత్ సిల్వర్ మెడల్, పి.తరుణ్ తేజ నాలుగో స్థానం గెలుచుకున్నారు. వీరికి కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యెనుముల కృష్ణపద్మరాజు, కిరణ్ కుమార్, ఎంవి.సముద్రం, పొనకల దుర్గాప్రసాద్, బి.అప్పన్న కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిరు.

సమ్మెకు సై

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులు ఒక్కొక్కరుగా సిద్ధమవుతున్నారు. ఈ వారంలో అంగన్‌వాడీలు, విద్యాశాఖలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెకు సైరన్ మోగించిన విషయం విదితమే. మాతా, శిశు సంరక్షణ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రజారోగ్యానికి తమవంతు కృషి చేస్తున్న అంగన్‌వాడీలపై రోజు రోజుకీ పని ఒత్తిడి పెరుగుతోంది. పూర్తిస్థాయి సాంకేతిక అందుబాటులో లేకపోయినప్పటికీ ఐరిష్, యాప్‌లలో నమోదు వంటి నిర్ణయాలు వారినిఅంధించేందుకు కారణమవుతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సైతం విస్మరించింది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన దశలవారీ ఆందోళనలు ఈ వారంలో మిన్నంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్లు దద్దరిల్లాయి. డిసెంబరు 8 నాటికి ప్రభుత్వం దిగిరాకుంటే సమ్మెలోకి వెళ్లామంటూ ఇప్పటికే స్పష్టం చేయటంతో ప్రభుత్వం ఏ మేరకు స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది. మరో వైపు విద్యాశాఖలోని సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు డిసెంబరు 20న సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధం అయ్యారు. గత 3నెలలుగా వేతనాలు చెల్లించడంలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన రెగ్యులరైజ్, సమాన పనికి సమాన వేతనం వంటి హామీ సైతం అమలుకు నోచుకోకపోవటంతో ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. సమ్మె సైరన్ మోగించారు.

ప్రహసనంలా ధాన్యం కొనుగోలు

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంలా మారింది. ప్రతి సీజన్‌లోనూ పాలనా యంత్రాంగం చిత్తశుద్ధి లోపం రైతులను నష్టేట ముంచుతోంది. ఈ ఏడాదీ నత్తనడక కొనుగోలు జరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 1.75 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఇప్పటి వరకూ45 శాతం కోతలు పూర్తయినా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు 51 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే చేరినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాల ప్రకారం అత్యధిక ధాన్యం దళారులు కొనుగోలు చేసినట్లు స్పష్టమవుతోంది. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించడంలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌బికేలలో తేమ శాతం నిబంధనల పేరుతో అడ్డంకిగా మారినట్లు రైతులు వాపోతున్నారు. అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురవటం, వాతావరణ ప్రతికూల పరిస్థితులు రైతులను వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో 75 కేజీల బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1630 కాగా రూ.1300 నుంచిరూ.1500 చొప్పున దళారులకు విక్రయిస్తున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు.

కూరగాయలు, నిత్యావసరాలు పైపైకి

ఓవైపుకూరగాయల ధరలు... మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి దారులకు చుక్కలు చూపిస్తున్నాయి. కిలో ఉల్లిపాయలు రూ.70కి చేరిన విషయం విదితమే. ప్రభుత్వం రైతు బజార్లలో రూ.45లు చొప్పున నాణ్యతలేని ఉల్లిపాయలు విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో కొనుగోలు దారులు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు. అల్లం కేజీ రూ.250కి చేరింది. వెల్లుల్లి పాయలు రూ.90 నుంచి రూ.150కి చేరాయి. కూరగాయలు కేజీ కొనుగోలు చేయాలంటే ఏకకాలంగా రూ.50పై మాటే. మరో వైపు బియ్యం ధరలు ఇప్పటికే పెరిగి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. బియ్యం ధరల పెంపునకు కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న జిఎస్‌టి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఆదాయానికిమించి నిత్యావసర ఖర్చులు పెరగడం ఆందోళనకు గురి చేస్తోంది.

చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు వారాలుగా చలి తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతుంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బెడ్ కెస్ట్‌లు మొదలుకొని వివిధ రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడం లేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామంలోని ఆర్ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

యానాం వార్తలు

పలువురికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక బెజవాడ గార్డెన్‌లో ఎంఎల్ఏ అశోక్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ, ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారి అనుబంధ సంస్థ రాజేశ్వరి రామకష్ణ లయన్స్ వైద్యశాల సంయుక్తంగా శిబిరాన్ని నిర్వహిం చారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ఉచితం గా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, జిల్లా గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, రీజినల్ చైర్మన్ ముదునూరి రామరాజు, జిఎల్‌టి పెద్దిరెడ్డి ఉమ మహేశ్వర రావు, లయన్స్ క్లబ్ పిల్లారాయ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ అశోక్ సమక్షంలో వైద్య పరీక్షలు

ప్రియాంక గాంధీని కలిసిన మల్లాడి సత్తిబాబు

ప్రజాశక్తి - యానాం

తెలంగాణ రాష్ట్ర మధిర నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత, ఎఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో పాల్గొన్నేందు తెలంగాణ రాష్ట్ర జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారాని వచ్చిన ప్రియాంక గాంధీని పుదుచ్చేరి పిసిసి ప్రెసిడెంట్, పార్లమెంట్ సభ్యులు వి.వైద్యలింగంలను యానాం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ బిసిసేన జనరల్ సెక్రటరీ మల్లాడి సత్తిబాబు , మల్లాడి బీరాస్వామి లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మధిర నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచార భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు.

యువగళానికి వేలాదిగా తరలి వెళదాం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కోనసీమ జిల్లా పొదలాడలో ఈ నెల 27 నుంచి పున ప్రారంభం కానున్న యువగళం పాదయాత్రకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి వెళ్లాలని నాయకులు తీర్మానించారు. ఈ మేరకు తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో శనివారం నగర కమిటీతోపాటు వివిధ కమిటీల నాయకులు సమావేశం నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస తదితరులు మాట్లాడారు.

12వ డివిజన్‌లో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కాకినాడ

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం కొండబాబు 12 వ డివిజన్ నందు కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఏ వనమాడి కొండబాబు పర్యటించారు. మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలను అందజేశారు. రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల సునీత రమేష్, ఒమ్మి బాలాజీ, కడలి వెంకటరమణ, పేకేటి భాస్కరరావు,బాసి రమణారెడ్డి, కొండ్రు తాతారావు, బేతా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎట్టకేలకు బోర్డులు మార్చారు...

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

'అధికారులు మారినా అవే బోర్డులు' అంటూ శనివారం తూర్పుగోదావరి జిల్లా ప్రజాశక్తి దినపత్రికలో వెలువడిన కథనంపై అధికారులు స్పందించారు. ఎట్టకే లకు శనివారం కొత్త బోర్డును ఏర్పాటు చేశారు. బోర్డుపై ఉన్న పాత పేర్లను తొల గించి, ఆస్థానే కొత్త పేర్లు, సెల్‌ఫోన్ నెంబర్లతో కార్యా లయంలో బోర్డును ఏర్పాటు చేశారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పెరవలి

అర్హత కల్గిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నామని ఎంఎల్ఏ జి.శ్రీని వాస నాయుడు అన్నారు. మండలంలోని మల్లేశ్వ రంలో శనివారం ఆయన పర్యటించి జలజీవన్ పథకంలో పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందించేందుకు వీలుగా ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భనాలను నిర్మించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలో ఉన్న గోదావరి పెరుగులంకకు చెందిన 71 మంది రైతులకు సి క్లాస్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలిశెట్టి రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రియ పిల్లల పండుగ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

పిల్లల పండుగ పేరుతో క్రియ స్వచ్ఛంద సంస్థ ప్రతి ఏడాదీ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రియ పిల్లల పండుగకు శనివారం జెఎన్‌టియు కాకినాడ వర్సిటీ వేదికైయ్యింది. క్రియా పిల్లల పండుగ మొదటిరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. విభాగాల వారీగా 8 భారీ వేదికలు వేయడంతోపాటు భారీ టెంట్లు సైతం ఏర్పాటు చేశారు. జిల్లాతో పాటు రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 11 వేల మంది విద్యార్థులు కళా నైపుణ్య ప్రదర్శనకు అవకాశం రావడంతో అప్పుడే రెక్కలు విచ్చుకున్న పక్షుల మాదిరిగా ఆ చిన్నారులు వర్సిటీ అవరణలో సందడి చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నందుకు రావడంతో అందుకు తగ్గట్టుగా నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ముఖ్య అతిథిగా లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ హాజరై ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. క్రియ స్వచ్ఛంద సంస్థ పేరుతో చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి చక్కటి కార్యక్రమం గత పదేళ్లుగా నిర్వహించడం సంతోషమన్నారు. నత్యం, సంగీతం, పోస్టర్ ప్రజంటేషన్, కోలాటం, లఘు నాటికలు, దేవతామూర్తుల ప్రదర్శన, సింగింగ్, వీణా వాయిద్యం, కీబోర్డు, డ్రమ్స్ ఇలా 29 అంశాలకు సంబంధించి చిన్నారులకు ప్రదర్శన పోటీలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు, శ్రీకృష్ణదేవరాయలు, ఝాన్సీ లక్ష్మీబాయి తదితరుల వేషధారణలో హడావుడి చేశారు. జెఎన్‌టియుకె విసి ప్రసాదరాజు, క్రియ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎస్ఎస్ఆర్.జగన్నాథరావు, వర్సిటీ డైరక్టర్ కెవిఎస్‌సిఎన్ మురళీకష్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ వైడి.రామారావు పాల్గొన్నారు.

విజేతలైన బాలలతో జయప్రకాశ్ నారాయణ

ప్రజాస్వామ్యానికి నిలువుటద్దం భారత రాజ్యాంగం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజాస్వామ్యానికి నిలువుటద్దం భారత రాజ్యాంగం అని వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి అన్నారు. మండలంలోని వెంకటాయపాలెం హైస్కూల్లో శనివారం నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం రామకృష్ణ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు టివి.సుబ్బారావు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ సతీష్ కుమారి రవికుమార్ బహుమతులు అందజేశారు.


బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ సతీష్ కుమారి

డిసెంబర్ 2న జాతీయ స్థాయి వర్క్‌షాప్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ, ఆర్థిక అవగాహన, సురక్షిత భవిష్యత్తుపై డిసెంబర్ 2 వ తేదీన జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె, వాణిజ్య విభాగాధిపతి పివివి. సత్యనారాయణ, గణిత విభాగాధిపతి జి.చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 4th ADDITIONAL DISTIRCT JUDGE: KAKINADA
I.A. No. 304 / 2023 IN O.S. No.188/2014

BETWEEN:
Kambhampati Jala Durga Srinivas,
Representing himself and all other creditors ...Petitioner / Plaintiff
And
Mancham Ravindra Ganesh and others ...Respondents / Defendants

To
1) Mancham Ravindra Ganesh, S/o Gopala Krishna, Age 57 years, Business, D.No.68-8-15/6, Ashok Nagar, Kakinada, Kakinada Dt.,
2) S.K.Health Care Pvt Ltd, Rep. by its Managing Director Mancham Ravindra Ganesh. D.No.68-8-15/6, Ashok Nagar, Kakinada, Kakinada Dt.,
3) S.K.Health Care Formulations Pvt. Ltd. Rep. by its Managing Director Mancham Ravindra Ganesh, D. No,68-8-15/6, Ashok Nagar, Kakinada, Kakinada Dt.,

In the above matter you 1 to 3 Respondents / Defendants are evading to receive summons from the Hon'ble court. The above matter is posted to 05-12-2023 for the appearance of you 1 to 3 Respondents / Defendants before the Hon'ble Court at 10.30 AM. On that day you 1 to 3 Respondents/Defendants have to present inperson or through your advocate and file your objections if any. If you 1 to 3 Respondents Defendants fails to appear before the Hon'ble Court, the matter will be decided in 1 to 3 Respondents / Defendants absence

!! By Order!!
T.V.S.PADMANABHA RAO, Advocate
Kakinada D.No.21-1-6/1, G.V.R Towers, Salipeta, KAKINADA
25-11-2023 Cel.8341141818

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. 532/2019
Between:
Diddi Sukumar and Others ***...Petitioners***
AND
Alapati Tata Rao and Others ***...Respondents***

R-1: Alapati Tatarao, S/o. Rangayya, Hindu, aged 44 years, R/o. Vadapalem Village, Kothapeta Mandal, East Godavari District (Driver of Tractor and Trailor bearing No. AP 13 J 8541 and No. AP 5 TX 3957. ***...1st Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 06-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎం.నాగేంద్రప్రసాద్**
25-11-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్టు మరియు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
ARB O.P. 42/2020
Between:
Tambathula Mahalakshmi
Tambathula Jeevan (minor) ***...Petitioners***
AND
M/s. Shriram City Union Finance Ltd., and Others ***...Respondents***

R-4: S.Srinivasa Rao, S/o. Bhaskara Rao, Hindu, Junior Assistant in Irrigation Sub Division, R/o. D.No. 3-825, Balajipeta, Ramakrishna Nagar, Near Harshavardhana School, Rajahmundry.
R-5: Kathula Vijaya Prasad, S/o. Venkanna, Hindu, Watchman, FCI Godowns, Peruru, Y.Junction Road, Amalapuram. ***...4, 5 Respondents***

పై నెంబరు పిటిషన్‌లో 4, 5 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 13-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.ఎస్.శ్రీనివాస్
రాజమండ్రి **శృతి.బి**
25-11-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

పాస్‌పోర్టు పడిపోయినది

నా యొక్క A 125831 (E.C) నెంబరు గల పాస్‌పోర్టును ది. 24-09-2023న జిరాక్సు నిమిత్తం చిరతపూడి నుండి అంబాజీపేట వస్తుండగా మార్గ మధ్యలో నా (E.C) ఒరిజినల్ పాస్‌పోర్టు గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రసుకు తెలుపగలరు.

కట్టా వెంకట బాలాజీ
తండ్రి: కృష్ణమూర్తి
చిరతపూడి - 533229
అంబాజీపేట మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9949720514

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెద్దాడ గ్రామం, డోరు నెం. 1-171/1రు కాపురస్తులు పల్లపాటి కృష్ణమూర్తి గారి కుమారుడు పల్లపాటి నానిబాబు గారు యావన్మందికి తెలియజేయుది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 17-06-2023వ తేదీన డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం శానపల్లిలంక గ్రామ కాపురస్తులు పంబల (లేటు) హిదరరాజు గారి కుమారుడు పంబల శివకృష్ణ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం. 3081/2023 (SRO, ముమ్మిడివరం)ను ది. 15-11-2023వ తేదీన పెద్దాడలో గల మా ఇంటి నుండి కాకినాడలో గల రామారావుపేట సుబ్బయ్య హోటల్ దగ్గర గల మా బంధువుల ఇంటికి తీసుకొని వస్తుండగా ఒరిజినల్ దస్తావేజు పోయినది. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పల్లపాటి నానిబాబు
S/o. కృష్ణమూర్తి, డోర్ నెం. 1-171/1
పెద్దాడ గ్రామం, పెదపూడి మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9989845958

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari Dsitrict
M.V.O.P. No. 75/2023
Between:
Talluri Pushpa Rathnam and another
(1st Petitioner being minor represented by her grandmother and guardian Talluri Ammaji P2) ***...Petitioner***
AND
Doddavarapu Veerabhadra Rao @ Veerababu and others ***...Respondents***

Notice to Respondent:
R-1: Doddavarapu Veerabhadra Rao @ Veerababu, S/o. Venkateswara Rao, age 53 years, Mekha vari Veedhi, Jagannadhapuram, Kakinada, E.G.Dt., Pin: 533577 (Driver of Lorry bearing Regd. No. AP 16 TT 3296).
R-3: K.Varalakshmi, W/o. Srinivasa Rao, age not known, Door No. 1-100, Chowtapapayapalem, Rajupalem, Guntur Dt., Pin: 522416 (Insured of Lorry bearing Regd. No. AP 16 TT 3296).

In the above M.V.O.P. No. 75/2023 the 1st and 3rd Respondents hearing date stand posted to **06-12-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing date: 06-12-2023
N.RAJASEKHAR, Advocate
Amalapuram Amalapuram
Dt: 23-11-2023 Cell: 9849193665

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 355 OF 2021
M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT
VERSUS
Mr. Purushotham Madhu & 2 Others
To
Opponent No.1. Purushotham Madhu, S/o. Venkateswarlu, Age: 55 years, Occ: Driver, TSRTC Manuguru Depot, Emp Id: 827176, R/o. Q.No. MC-12, PV Colony, Manuguru Mandal, Bhadradri Kothagudem District.
Opponent No.3. Vudugu Bhaskar Rao, S/o. Veeraiah, Age: 52 years, Occ: Driver, TSRTC Manuguru Depot, Emp Id: 326717, R/o. H.No. 6-154/1, Near Nagarjuna Grameena Bank, Tekulaboru(V), Kunavaram Mandal, East Godavari District. Andhra Pradesh. ...OPPONENTS
Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 16,036=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 19.12.2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 384 OF 2021
M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 4-1-14, 1st Floor, Main Road Yellandu, Town, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT
VERSUS
Mr. Madakam Ramesh, & 4 Others
To
Opponent No.3. Seelam SubbaRao S/o. Laxmaiah.Occ:Police Constable-1066, T.G.H.Hyderabad, R/O.H.No.5-62,496/1, Nallakunta, Kukunoor, East Godvari District.
Opponent No.5. Vankodhu Suresh S/o.Eerya. Occ: Police Constable-244, T.G.H.Hyderabad, R/O.H.No.2-1-22, Somla Thanda, Domakal, Mahaboobabad District. ...OPPONENTS
Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,94,540=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 19.12.2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT :: KHAMMAM
DISPUTE NO. 266 OF 2021
M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT
VERSUS
Mr. Bandam Bapi Raju, & 4 Others
To
Opponent No.1. Mr. Bandam Bapi Raju, S/o. Suranna Dora, Age: 33 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.H.No.3-6, Jagaramoalli Rampachodavaram, Jagarampalle, Seethampalle Mandal, East Godavari District.533288
Opponent No.2. Madivi Veera Venkata Posi Babu, S/o. Ganga Raju, Age: 32 years, Occ: 15th Batalian Head Constable, Manguru, R/o.H.No.3-3, Mattemgudem, Mattagudem Town & Mandal, Weast Godavari District.534448
Opponent No.3. Erpa Sambaiah, S/o. Narsaiah, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/ o.Bathulapalle Village & Post, Warangal District.506135
Opponent No.5. Chedala Ganapathi Reddy, S/o. Chinna Rami Reddy, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.H.No.6-60, Nelakanta Purushotham, East Godavari District.533288 ...OPPONENTS
Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 35,656=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 19.12.2023 for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.